

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 6 పేజీలు




### ముఖ్యమంత్రి పర్యటనకు

# పకడ్బందీ ఏర్పాట్లు

## - అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా అధికారులతో, సీఎంఓ కార్యాలయం నుంచి హాజరైన భద్రతా విభాగం అధికారులతో కలిసి గురువారం తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్పల్లి మండలం బర్దీపూర్ శివారులో ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలి ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను నిశితంగా పరిశీలన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి సభా (మిగతా 2లో)



### ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట తప్పని పార్టీ

# భారతీయ జనతా పార్టీ

## - 6 గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు చేసింది శూన్యం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీజేపీ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఏదైతే హామీ ఇస్తుందో, అది పక్కాగా అమలు చేస్తుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఆయన 9, 10, 11 డివిజన్లలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఒక్కటైనా పూర్తిగా అమలు చేయని చేతగాని ప్రభుత్వమని (మిగతా 2లో)




### ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

## - జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విధులలో నిమగ్నం అయి ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఐ.డీ.ఓ.సీ(కలెక్టరేట్), మున్సిపల్ కార్యాలయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఐ.డీ.ఓ.సీ(కలెక్టరేట్)లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. అదేవిధంగా బోధన్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు బోధన్ మున్సిపల్ కార్యాలయంలో, ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో, భీంగల్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భీంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ నెల 07, 08 తేదీలలో ఆయా కార్యాలయాల పని వేళల్లో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని, ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఈ నెల 08న పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

### ఎన్నికలొస్తేనే కాంగ్రెస్‌కు

# అభివృద్ధి గుర్తుకొస్తదా

## - మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**సూర్య భీమ్‌గల్**

భీమ్‌గల్ మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని,గత రెండేళ్లుగా కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 12, 7, 11 వార్డులలో బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థులు మల్లెల అనుపమ ప్రసాద్, అస్లాం, రాజునాయక్‌లను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంగా ఉన్న భీమ్‌గల్‌ను మున్సిపాలిటీగా మార్చి, కేసీఆర్, కేటీఆర్ సహకారంతో సుమారు 200 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని, మొదటి విడతలో 25 కోట్లతో 80% వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి మురికి కూపంగా ఉన్న భీమ్‌గల్‌ను (మిగతా 2లో)



# ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట తప్పని పార్టీ భారతీయ జనతా పార్టీ

**(మొదటి పేజీ తరువాయి)**

విమర్శించారు. 6 గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. ప్రతి మహిళకు నెలకు 2,500 ఇస్తామని చెప్పి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. అలాగే, 2,000 పెన్షన్ దారులకు 4,000 పెన్షన్,4,000 పెన్షన్ దారులకు 6,000 పెన్షన్ ఇస్తామని చెప్పి చివరకు మొండి చేయి చూపారని విమర్శించారు. చదువుకునే యువతులకు స్కూటీలు ఇస్తామని చెప్పారని, ఇచ్చారా అని ప్రశ్నించారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారని, ఇచ్చారా అని ప్రజలను నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో కనీస విద్య అందించకపోవడమే కాకుండా, నాణ్యమైన భోజనం కూడా అందించలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కట్టిస్తామని గొప్పలు చెప్పడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. ప్రజలకు, ముఖ్యంగా పేద విద్యార్థులకు కావాల్సింది ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, నాణ్యమైన భోజనమని, అంతర్జాతీయ స్థాయి పాఠశాలలు ఆ తరువాత చూసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు.ఇక, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా బుధవారం ఓ సమావేశంలో తోపులా మాట్లాడారని, ఆయన పదేళ్ల పరిపాలనలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని తీవ్రంగా విమర్శించారు. కనీసం నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కూడా అందించలేని మాజీ ఎమ్మెల్యే, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలనుమభ్యపెడుతున్నారని ఘాటుగా మండిపడ్డారు.ఆయన పదేళ్ల పరిపాలనలో అవినీతికి ప్రాధాన్యతనిస్తూ, కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి, నాణ్యతలేని పనులు చేపట్టి కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును తన అనుచరులతో కలిసి పంచుకోలేదాఅని తీవ్రంగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ9వ డివిజన్ అభ్యర్థి ఇల్లందుల మమత, ప్రభాకర్,10వ డివిజన్ అభ్యర్థి పుట్ట వీరేందర్ 11వ డివిజన్ అభ్యర్థి గట్ల సుజాత, గంగాధర్ , మండల అధ్యక్షులు నాగరాజు డివిజన్ నాయకులు,కిరణ్ ,సుందర్ రాథోడ్ ,సాయినాథ్ పవర్ మారుతీ , శివాజీ వెంకటేష్ ,చంద్రకాంత్ డివిజన్ నాయకులు, పవర్ కృష్ణ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

**సూర్య భీమ్‌గల్**

అధికార కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంతోనే భీమ్‌గల్ పట్టణ అభివృద్ధి సాధ్యమని అవుతుందని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునిల్ కుమార్ గారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే అర్హులైన పట్టణ పేదలందరికీ రేషన్ కార్డులు వచ్చాయని అన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు. ఒక్క భీంగల్ పట్టణానికే 200 లకు పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని ఇప్పుడు ఆ ఇండ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. భీంగల్ పట్టణంలో తరువాత దశలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని అన్నారు. భీంగల్ పట్టణ అభివృద్ధిని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని కానీ ఈ ప్రజా ప్రభుత్వం ప్రతి వార్డులో మురికి కాలువలు సిసి రోడ్ల నిర్మాణం కొరకు మరియు త్రాగునీటి సదుపాయం కొరకు 54 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని పనులన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. భీంగల్ పట్టణంలో గల కేజీబీవీ పాఠశాలను 40 లక్షల రూపాయలతో మరమ్మతులు చేయించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కావున ప్రజలంతా స్వచ్ఛందంగా అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ వెంటే నిలబడాలని అన్నారు.భీంగల్ మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని, మున్సిపల్ చైర్మన్ పగ్గాలు కాంగ్రెస్ పార్టీకి అప్పగిస్తే అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని తెలిపారు.



**- భీమ్‌గల్ మున్సిపల్ ముఖ్యమంత్రి, పీసీసీ లకు బహుమానం: మానాల**

భీమ్‌గల్ మున్సిపల్ లో విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు బహుమతిగా ఇస్తామని రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేండ్ల హయాంలో, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్లలో భీంగల్ అభివృద్ధి పై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. తప్పుడు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. భీంగల్ ప్రజలు పట్టణం అభివృద్ధి కొరకు ప్రజపాలనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మినరల్ డెవోలోప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, కౌన్సిలర్ అభ్యర్థులు మల్లెల రాజశ్రీ, లక్ష్మణ్, నాగేంద్ర బాబు, శ్రీజ, సుంకరి సురేష్ సౌమ్య, కర్నె గంగయ్య, అనంత్ రావు, కోటగిరి బాల గంగాధర్ పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా..

**సూర్య, భీమ్‌గల్ :**

తనకి అవకాశం ఇస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని సుంకరి సౌమ్య సురేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా 12వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. గురువారం 12 వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడిగా ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం చేయాలో తెలిసిన నాయకుడిగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని, యువతకు, మహిళలకు, సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని,సమస్యలు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి ఫోన్ లిఫ్ట్ చేసే నాయకులను గుర్తించాలని, మాటలు చెప్పి పబ్బం గడుపుకునే వారిని దూరం ఉంచాలని సూచించారు.అనంతరం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ అనిల్, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ సహకారంతో వార్డు ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.



# ఎన్నికలొస్తేనే కాంగ్రెస్‌కు అభివృద్ధి గుర్తుకొస్తదా

**(మొదటి పేజీ తరువాయి)**

సుందరంగా తీర్చిదిద్దాము, ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20 కోట్లతో 4 లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో భీమ్‌గల్ కు పట్టణ కళ తీసుకు వచ్చాము అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 30 కోట్లు వెచ్చించి పోచంపాడ్ ప్రాజెక్ట్ నుండి నీళ్లు తెచ్చి, ఇంటింటికి నల్లా ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించి ఆడబిడ్డల 60 ఏళ్ల తాగునీటి గోసను తీర్చాము.పేదలకు ఉచిత వైద్యం కోసం 40 కోట్లతో ఆసుపత్రి మంజూరు చేసి 80% పనులు పూర్తి చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా మిగతా పనులు చేయకుండా పేదలకు వైద్యాన్ని దూరం చేసింది. ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి 6 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు (70% పూర్తి) కాంగ్రెస్ హయాంలో ఆగిపోయాయి.కాంగ్రెస్ హయాంలో మూతపడ్డ డిపోను, కోటి రూపాయలతో తిరిగి తెరిపించాం. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక మళ్ళీ డిపోను మూసివేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. మిగిలిపోయిన సీసీ రోడ్ల పనులకు అసెంబ్లీ ఎన్నికల ముందే మేము 10 కోట్లు ( జీవో నెంబర్ . 548) మంజూరు చేశాం.రెండేళ్లుగా ఆ పనులు ఆపేసిన కాంగ్రెస్, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు రాగానే హడావుడి శంకుస్థాపనలు చేస్తూ డ్రామాలు ఆడుతోంది. ఎన్నికలు లేకుంటే పనులు చేయరా? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మహిళలకు రూ. 2500, రూ, 4000 పెన్షన్, తులం బంగారం,కొత్త పెన్షన్ల ప్రారంభం, 2 లక్షల రుణమాఫీ, రైతు బంధు పెంపు, నిరుద్యోగ భృతి వంటి ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే వాళ్లకు ప్రజల కోపం అర్థమవుతుంది. అప్పుడే హామీల అమలుకు దిగివస్తారు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేవుడి పేరు మీద రాజకీయాలు చేయడం తప్ప, తెలంగాణ అభివృద్ధికి అదనంగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రిఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ కు ఎలాంటి అడ్డంకులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభకు వచ్చే వారి వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన ప్రదేశంలోనే వాహనాలు నిలిపేలా చూడాలన్నారు. సీఎం సభకు విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, సభకు హాజరయ్యే వారికి తాగునీరు వంటి వసతులు కల్పిస్తూ, ప్రథమ చికిత్స సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అన్నారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీఎంఓ కార్యాలయ భద్రతా అధికారి మాధవరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, ప్రకాష్, మస్తాన్ అలీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# వార్డు సమస్యలు పరిష్కారం చేస్తా

**సూర్య, భీమ్‌గల్**

ఒకటో వార్డు సమస్యలను బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో పరిష్కారం చేస్తానని బీఆర్ఎస్ పార్టీ ఒకటో వార్డు అభ్యర్థి శెవ్వ అశోక్ అన్నారు. గురువారం ఒకటో వార్డు లో మహిళలు, యువకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ల్లో ప్రశాంత్ రెడ్డి గత పది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. దొంగ హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎన్నికలు రాగానే అభివృద్ధి పనుల పేరిట ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఒకటో వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



సూర్య
www.suryaa.com



# స్వతంత్ర బరిలో గంగారపు కిరణ్ కుమార్

## - ప్రజాభిమానమే బలం... 12వ వార్డులో మారుతున్న రాజకీయ సమీకరణాలు..

**సూర్య బాన్సువాడ**

బాన్సువాడ మున్సిపాలిటీ 12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా గంగారపు కిరణ్ కుమార్ ఎన్నికల బరిలోకి దిగడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా,పోచారం కుటుంబానికి సన్నిహితు డిగా పేరుగాంచిన కిరణ్ కుమార్‌కు ఈసారి పార్టీ టికెట్ దక్కక పోయినా, కాలనీ వాసుల బలమైన కోరిక మేరకు ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.గత ఎన్ని కల్లో బాన్సువాడ మున్సి పాలిటీ ఏర్పడిన తొలి దశలో కిరణ్ కుమార్ తల్లి గంగారపు సుగుణ 12వ వార్డు కౌన్సిలర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఆమె కౌన్సిలర్ గా పనిచేసిన కాలంలో ప్రజా సమస్యల పరిష్కా రంలో చురుకుగా వ్యవహ రించడం,సంక్షేమ పథకా లను అర్హులకు చేరవేయడం వల్ల కుటుంబానికి ప్రజల్లో మంచి పేరు ఏర్పడింది.తల్లి కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో కిరణ్ కుమార్ ఆమెకు చేదోడు వాదోడుగా ఉంటూ కాలనీ అభి వృద్ధికి నిరంతరం కృషి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు,ప్రజ ల మధ్య వారధిగా వ్యవహరించారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషించారు ప్రస్తుతం అదే సేవాభావాన్ని కొన సాగిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కిరణ్ కుమార్‌కు కాలనీవాసులు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారు. "పార్టీ గుర్తుకన్నా వ్యక్తి సేవలే ముఖ్యము" అన్న భావనతో ఓటర్లు ముం దుకు రావడం ఈ వార్డులో స్పష్టంగా కనిపిస్తోంది. శాంతినగర్ కాలనీ,బేతాళ స్వామి కాలనీ, శ్రీరామ కాలనీ తో



పాటు,,టీచర్స్ కాలనీ, చైతన్య కాలనీలో కూడా 12వ వార్డు ఓటర్లు ఉన్నారు. 1200 ఓట్లు పైచిలుకు ఓట్లున్న ఈ వార్డులో యాపిల్ గుర్తుపై పోటీ చేస్తున్న కిరణ కు అత్యధిక ఓట్లు వస్తాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో తల్లి అందించిన సేవలు,కిరణ్ కుమార్ ప్రజల మధ్య ఎప్పటికప్పుడు అందు బాటులో ఉండడం ఆయనకు ప్రధాన బలంగా మారాయి. ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ ఉన్నప్ప టికీ, ప్రజాభిమానంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపు దిశగా కిరణ్ కుమార్ దూసుకెళ్తు న్నారని పలువురు అంచనా వేస్తున్నారు.12వ వార్డులో కొనసాగుతున్న ఈ పోటీ బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## బ్యాలెట్ పేపర్లను పరిశీలించిన

# జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ పరిశీలించిన కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్.

మున్సిపల్ ఎన్నికలు -2026 నిమిత్తం కామారెడ్డిలో జరుగుతున్న బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, సీల్ విధానం, లెక్కింపు , ప్యాకింగ్ ప్రక్రియలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారులు జాగ్రత్తలు పాటించాలి

### - సీఐ సంపత్ కుమార్

**సూర్య- బిక్కనూర్**




వడ్డెర వృత్తిదారులు తమ వృత్తిలో భాగంగా జాగ్రత్త లు పాటించాలని, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్ చెప్పారు. గురు వారం మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో వడ్డెర వృత్తిదారుల సంఘ నూతన సంవ త్సర క్యాలెండర్ లను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వడ్డెర వృత్తి ఎంతో ప్రమాదంతో కూడుకున్న పని అని, రాళ్లను పగల గొట్టే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, వడ్డెర వృత్తిదారుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రాజు,మండల అధ్యక్షులు కొమ్మరాజుల శ్రీనివాస్, సభ్యులు స్వామి, కళ్యాణ్,మధు, నర్సింలు, సంతోష్,శశి,మహేష్,వినోద్, గంగాధర్, వెంకటి, బాబు,రాజు, రవి,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య బాల్కొండ / మెండోరా**



మెండోరా మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమహుతులు అందించే కార్యక్రమనికి సంబంచిన పోస్టర్ ను ఆవిష్కరించి, విద్యార్థులకు అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమం లో ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ ప్రమోద్ కుమార్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ పిట్ల ప్రశాంత్, ఎక్సకుటివ్ అరుణ్ కుమార్,డిఓ సాదుల రాజేశ్వర్,ఎస్ఓ పెసరి సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జనరల్ అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డిల సమక్షంలో గురువారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుస రిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహిం చాల్సి ఉన్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసై డింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండ మైజేషన్ ద్వారా కేటాయించారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సాయన్న, డీఈఓ అశోక్‌పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణలో సాధన సంస్థ సేవలు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**




బాల్య వివాహాల నివారణలో సాధన స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని, మండల వైద్యురాలు దివ్య చెప్పారు. గురువారం సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణపై మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీని ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. అనంతరం సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని, ఆడపిల్లలు మేజర్ అయిన తర్వాత వివాహం చేస్తే ఇలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. ఎవరైనా అక్రమంగా బాల్యవివాహాలు చేసినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సాధన సంస్థ సి ఎస్ ఎన్ సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి ఎల్ పిఓ ను సన్మానించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



బోధన్ డి ఎల్ పి ఓ నాగరాజును సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం రెంజల్ మండలంలోని తాడిబిలోలి పంచాయతీ కార్యాలయంలో సందర్శించి రికార్డులను డి ఎల్ పి ఓ పరిశీలించారు. టాక్స్ లను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని, గ్రామ అభివృద్ధి కొరకు నిధులను కేటాయించాలని సూచించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి డిఎల్పిఓ గ్రామపంచాయతీ కార్యాలయానికి రావడంతో సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు కలిసి ఘనంగా సన్మానం చేపట్టారు. గ్రామ అభివృద్ధి కొరకు డిఎల్పిఓ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ హైమద్, ఉపసర్పంచ్ కుదూస్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికలు - 2026 నిమిత్తం కౌంటింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్‌ను ఎన్నికల పరిశీలకుల అధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించ డమైనది. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లాలోని (04) మున్సిపాలి టీలకు సంబంధించిన కౌంటింగ్ సూపర్‌వైజర్లను ఎంపిక చేయడం జరిగి ంది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ , ముఖ్య ప్రణాళిక అధికారి, కామారెడ్డి, అలాగే కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దేశానికే ఆదర్శం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన వారం దరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందించి ఇండ్ల నిర్మాణం చేపట్టడం దేశానికే ఆదర్శమని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని పెద్దమల్లరెడ్డి గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతర ప్రక్రియ ని, ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంట్లోకి నూతన గృహప్రవేశం చేసిన దంపతు లకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగౌని రాజా గౌడ్, సీనియర్ నాయకులు బాగారెడ్డి, సురేందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు

## ప్రజాపాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతు ందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో వడ్డెర వృత్తి దారుల సంఘ రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రాజు, మండల అధ్యక్షుడు కొమ్మరాజుల శ్రీనివాస్,వడ్డెర వృత్తిదారుల సంఘ నాయకులు స్వామి, కళ్యాణ్,మధు,నర్సింలు, సంతోష్,శశి, మహేష్, వినోద్, గంగాధర్, వెంకటి, బాబు,రాజు, రవి,మనీష్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం లోని శ్రీరాంపూర్ గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు,సర్పంచ్ పద్మ, ఎర్రన్న, ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సంబంధించిన సమ స్యల కొరకు ఈ ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవాటిని అమర్చాలని అధికారులకు సూచించారు,గ్రామంలో విద్యుత్ తో సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధిచిన చర్యలు చేపట్టారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విలాస్,సబ్ ఇంజనీర్ మహేష్, గ్రామపం చాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యుత్ శాఖ ఏఈ, ఈ ఈ, లైన్మెన్ కంచెట్టి,లైన్ ఇన్స్పెక్టర్ షకీల్,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు,

# గ్రామాల్లో బెల్టు షాపుల జోరు పట్టించుకోని అధికారులు

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో బెల్టు షాపుల జోరు కొనసాగుతోంది. గ్రామాల్లో బెల్టు షాపులను యదేచ్చగా ఇష్టాను సారంగా నడిపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లో కళ్ళు దుకాణాల తనిఖీలకు వచ్చినప్పుడు కేవలం కళ్ళు దుకాణాలను తనిఖీ చేస్తూ వెళుతున్నారు తప్ప బెల్ట్ షాపు ముందు నుండి వెళ్లినప్పటికీ వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. జుక్కల్ నియోజకవర్గం లోని గ్రామాల్లో బెల్టు షాపులు యదేచ్చగా కొనసాగుతున్నాయి ఎక్సైజ్ శాఖ అధికారులకు బెల్టు షాపుల నిర్వహణ గురించి తెలిసినప్పటికీ మౌనంగా ఉండడం వెనుక మతలబు ఏమిటని నియోజవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు మినీ వైన్స్ లను తలపిస్తున్నాయి.. బెల్ట్ షాపుల్లో ఒక్క బీరు బాటిల్ పై ఎమ్మార్పీ ధర కంటే అదనంగా 20 రూపాయలను, క్వాటర్ బాటిల్ పై పది రూపాయలను బెల్టు షాపుల నిర్వాహకులు అదనంగా తీసుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడం గ్రామాల్లో చర్చనీయాకంగా మారింది. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లో కొనసాగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపుల వ్యవహారం తెలిసినప్పటికీ తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తూ ఉండడం వెనుక మతలపు ఏమిటని గ్రామాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. జుక్కల్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు లేనప్పటికీ ప్రస్తుతం నూతనంగా వచ్చిన కొందరు వైన్స్ షాపుల నిర్వాహకులు గ్రామాల్లో నూతనంగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులను బంద్ చేయించాలని నియోజకవర్గం లోని ప్రజలు సంబంధిత శాఖ అధికారులను వేడుకుంటున్నారు.

## అట్టహాసంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, గంప గోవర్ధన్ అభిమానులు, సానుభూతిపరులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరిన్ని ఉన్నత పదవులు అధిరోదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుర్రి గోపాల్, పార్టీ సీనియర్ నాయకులు గౌరీ గారి రాజిరెడ్డి, మద్ది స్వామి, మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి, నాయకులు బాలా గౌడ్, ఉదయ్ శర్మ, చింతనూరి స్వామి, కారణాల మల్లేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్న ఆత్మకూరులో పౌర సరఫరా దుకాణం ఏర్పాటు చేయాలి

**- ఆర్డీఓకు వినతిపత్రం మాజీ జెడ్పిటిసి**

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీ చిన్నఆత్మకూరు గ్రామంలో పౌర సరఫరా (రేషన్) దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. గ్రామస్తుల మేరకు గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) పార్థసింహారెడ్డికి వినతిపత్రం గ్రామ సర్పంచ్ అనిత లచ్చయ్య మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డిలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత లచ్చయ్య,మాజీ జడ్పిటిసి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...చిన్న ఆత్మకూరు గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడంతో గ్రామ ప్రజలు నిత్యావసర సరుకుల కోసం వేరే గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీనివల్ల వృద్ధులు, మహిళలు, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిన్నఆత్మకూరు గ్రామంలో వెంటనే పౌర సరఫరా దుకాణం ఏర్పాటు చేయాలని ఆర్డీఓను కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీఓ పార్థసింహారెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలోనే రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత లచ్చయ్య మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్రెడ్డి ఉన్నారు.

## జూదం ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**సూర్య,లింగంపేట్**

జూదం ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని లింగంపేట్ ఎస్ఐ దీపక్ కుమార్ పేకాటా రాయుళ్లను హెచ్చరించారు. బుధువారం రాత్రి లింగంపేట్ మండల కేంద్రంలోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడి చేసి 4 గురి వ్యక్తులను నుండి 8070 రూపాయలను నగదు 3 ఫోన్లను సీజ్ చేయడం జరిగిందాన్నారు.

## న్యాయవాది స్వప్న హత్య హేయమైన చర్య

**సూర్య ఇందూర్**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టులో పని చేస్తున్న మహిళా యువ న్యాయవాది స్వప్న దారుణ హత్య ఘటనను జిల్లా న్యాయవాది పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోంది జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ పేర్కొన్నారు స్వప్న హత్య సమాజ ంలో హేయమైన చర్యగా భావిస్తున్నామని న్యాయవాదులపై ముఖ్యంగా మహిళా న్యాయవాదులపై జరుగుతున్న ఇటువంటి హింసాత్మక దాడులు నాగరిక సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కావని స్పష్టం చేస్తు న్నాము. మృతురాలి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ బాధిత కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని బాధ్యులైన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజ సేవకు పనిచేస్తున్న న్యాయవాదులపై ఇటీవలి కాలంలో జరుగు తున్న అమానుష దాడులు, హత్యలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఇకనైనా ప్రభుత్వం మేల్కొని న్యాయవాదుల భద్రతకు హామీ ఇచ్చే ప్రత్యేక న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాల్సిన అవసరం ఉందన్న ,న్యాయవాదుల దాడులు న్యాయవ్యవస్థకు వెన్నెముకైన న్యాయవాదుల మనుగడ ప్రజాస్వామ్య వ్యవస్థే ప్రమాదంలో పడుతుంది, ప్రభుత్వం న్యాయవాదులపై దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి తక్షణమే న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు.

## వాణిజ్య శాస్త్రం విభాగంలో డాక్టరేట్ పొందిన పైడి హరిత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా వాస్తవ్యురాలు పైడి హరిత వాణిజ్య శాస్త్రం విభాగంలో డాక్టరేట్ ( పిహెచ్డి) డిగ్రీని విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె ఈ డిగ్రీని రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీ జగదీష్ ప్రసాద్ ఝూభార్మల్ టిబెరేవలా యూనివర్సిటీ నుండి పొందారు. ప్రస్తుతం ఆమె మెదక్ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మెదక్ లో వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారు. పైడి హరిత ఏ స్టడీ ఆన్ కస్టమర్ సర్వీసెస్ అండ్ ట్రయినింగ్ సబ్జెక్టెడ్ టూ పాలసీ ఇంటరక్షన్స్ ఇన్ ఇండియన్ ఈ కామర్స్ పోర్టల్స్ అనే అంశంపై పరిశోధన నిర్వహించి ఈ డాక్టరేట్‌ను సాధించారు. ఈ పరిశోధనలో భారతీయ ఈ-కామర్స్ పోర్టల్స్ లో కస్టమర్ సర్వీసులు, ఉద్యోగుల శిక్షణ విధానాలు,పాలసీ ఇంటరాక్షన్స్ వంటి అంశాలు కస్టమర్ సంతృప్తిపై చూపే ప్రభావాన్ని లోతుగా విశ్లేషించారు. ఈ పరిశోధనను డా. ముకేష్ కుమార్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. డాక్టరేట్ సాధించిన పైడి హరిత పైడి లక్ష్మయ్య - నాగలక్ష్మి దంపతుల చిన్న కుమార్తె. సాధారణ కుటుంబ నేపథ్యంతో, కష్టపడి జీవిస్తూ తమ పిల్లల చదువునే జీవిత లక్ష్యంగా భావించిన తల్లిదండ్రుల త్యాగాలు, ఆశీర్వాదాలే ఆమె ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్ననాటి నుంచే విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలను పిల్లలకు అలవర్చిన తల్లిదండ్రులే ఆమె విజయానికి బలమైన పునాదిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైడి హరిత కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. ముఖ్యంగా ఆమె భర్త విద్య రమణ, ఆమె పిల్లలు ప్రద్యుమ్న, శ్రీవర్ధన్ ఆమె విద్యా ప్రయాణంలో అందించిన నిరంతర ప్రోత్సాహం, సహకారం అభినందనీయమని కుటుంబ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో పైడి హరిత, అకాడమిక్, పరిశోధన రంగాలలో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం చేసిన నాయకులు

**సూర్య రెంజల్**



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలంటూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం బోధన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థి తరఫున ప్రచారాన్ని చేపట్టారు. మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, జెండాను ఎగరవేస్తే, మున్సిపాలిటీని ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పదంలో ముందుంటుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దండిగుట్ట సర్పంచ్ ధనుంజయ్, పేపర్ మిల్ ఉప సర్పంచ్ అఫ్జల్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు పూర్ ఖాన్, ఉబేద్,అనిల్, నాయకులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపి కటకటాల పాలయ్యాడు

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో జీడిమెట్లకు చెందిన చింటూ అనే వ్యక్తి జైలు పాలయ్యాడు. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న చింటూను గురువారం జిల్లా కోర్ట్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్రశేఖర్ ఒకరోజు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే దేవి శిక్ష తప్పదని ఎస్ఐ హెచ్చరించారు

## కుర్చీలు కార్పెట్ల వితరణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఆర్మూర్ క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ వారు పర్యవేక్షణ చేసి కేంద్రానికి పిల్లలకు 25 కుర్చీలు రెండు కార్పెట్లను వితరణ చేశారు దీని సందర్భంగా వారికి సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ జ్ఞానేశ్వరి సంస్థ చైర్మన్ రేలా రాజశేఖర్ ఎస్ఏఎం పోకల నరసింహారావు బ్రాంచ్ మేనేజర్ మాల్కన్ శ్రీధర్ బి ఎస్ టి పడిగల సాయికిరణ్ అంగన్వాడి సూపర్వైజర్ నాగలక్ష్మి గ్రామపంచాయతీ కార్యదర్శి సమత గ్రామ సర్పంచ్ సాతల వనిత అంగన్వాడి టీచర్ సుప్రియ ఆశ వర్కర్ చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురే

**-అనాథ శవాలకు ఆత్మ బంధువులై అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నారు**

**సూర్య ఇందూరు**



ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గురువారం దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ శ్మశాన వాటికలో రెండు అనాథ శవాలకు అంతిమ సంస్కారాల ం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించి మానవత్వం చాటారు. గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో గుర్తు తెలియని ఇద్దరు వృద్ధ అనాథలు చనిపోగా వారి అంతక్రియలను నిర్వహించమని ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ ను 1వ టౌన్ మరియు 3వ టౌన్ పోలీస్ సిబ్బంది కోరగా నేడు సంప్రదాయ పద్ధతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు మద్దకూరి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్,మద్ది గంగాధర్,ఇందూరు శేఖర్,దర్శనం రాజు, యూవీ ఫౌండేషన్ ప్రతినిధి సతీష్,1 టౌన్ పోలీస్ సిబ్బంది రాహుల్,3వ టౌన్ పోలీస్ సిబ్బంది శశాంక్ తదితరులు పాల్గొన్నారు

# స్వతంత్ర బరిలో గంగారపు కిరణ్ కుమార్

## - ప్రజాభిమానమే బలం... 12వ వార్డులో మారుతున్న రాజకీయ సమీకరణాలు..

**సూర్య బాన్సువాడ**

బాన్సువాడ మున్సిపాలిటీ 12వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా గంగారపు కిరణ్ కుమార్ ఎన్నికల బరిలోకి దిగడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా,పోచారం కుటుంబానికి సన్నిహితు డిగా పేరుగాంచిన కిరణ్ కుమార్‌కు ఈసారి పార్టీ టికెట్ దక్కక పోయినా, కాలనీ వాసుల బలమైన కోరిక మేరకు ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.గత ఎన్ని కల్లో బాన్సువాడ మున్సి పాలిటీ ఏర్పడిన తొలి దశలో కిరణ్ కుమార్ తల్లి గంగారపు సుగుణ 12వ వార్డు కౌన్సిలర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఆమె కౌన్సిలర్ గా పనిచేసిన కాలంలో ప్రజా సమస్యల పరిష్కా రంలో చురుకుగా వ్యవహ రించడం,సంక్షేమ పథకా లను అర్హులకు చేరవేయడం వల్ల కుటుంబానికి ప్రజల్లో మంచి పేరు ఏర్పడింది.తల్లి కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో కిరణ్ కుమార్ ఆమెకు చేదోడు వాదోడుగా ఉంటూ కాలనీ అభి వృద్ధికి నిరంతరం కృషి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు,ప్రజ ల మధ్య వారధిగా వ్యవహరించారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషించారు ప్రస్తుతం అదే సేవాభావాన్ని కొన సాగిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కిరణ్ కుమార్‌కు కాలనీవాసులు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారు. “పార్టీ గుర్తుకన్నా వ్యక్తి సేవలే ముఖ్యము” అన్న భావనతో ఓటర్లు ముం దుకు రావడం ఈ వార్డులో స్పష్టంగా కనిపిస్తోంది. శాంతినగర్ కాలనీ,బేతాళ స్వామి కాలనీ, శ్రీరామ కాలనీ తో



పాటు,,టీచర్స్ కాలనీ, చైతన్య కాలనీలో కూడా 12వ వార్డు ఓటర్లు ఉన్నారు. 1200 ఓట్లు పైచిలుకు ఓట్లున్న ఈ వార్డులో యాపిల్ గుర్తుపై పోటీ చేస్తున్న కిరణ కు అత్యధిక ఓట్లు వస్తాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో తల్లి అందించిన సేవలు,కిరణ్ కుమార్ ప్రజల మధ్య ఎప్పటికప్పుడు అందు బాటులో ఉండడం ఆయనకు ప్రధాన బలంగా మారాయి. ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ ఉన్నప్పటికీ, ప్రజాభిమానంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపు దిశగా కిరణ్ కుమార్ దూసుకెళ్తు న్నారని పలువురు అంచనా వేస్తున్నారు.12వ వార్డులో కొనసాగుతున్న ఈ పోటీ బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## బ్యాలెట్ పేపర్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ పరిశీలించిన కామా రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్. మున్సిపల్ ఎన్నికలు -2026 నిమిత్తం కామారెడ్డిలో జరుగుతున్న బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, సీల్ విధానం, లెక్కింపు , ప్యాకింగ్ ప్రక్రియలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారులు జాగ్రత్తలు పాటించాలి

**- సీఐ సంపత్ కుమార్**

**సూర్య- బిక్కనూర్**




వడ్డెర వృత్తిదారులు తమ వృత్తిలో భాగంగా జాగ్రత్త లు పాటించాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ చెప్పారు. గురు వారం మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో వడ్డెర వృత్తిదారుల సంఘ నూతన సంవ త్సర క్యాలెండర్ లను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వడ్డెర వృత్తి ఎంతో ప్రమాదంతో కూడుకున్న పని అని, రాళ్లను పగల గొట్టే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, వడ్డెర వృత్తిదారుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రాజు,మండల అధ్యక్షులు కొమ్మురాజుల శ్రీనివాస్, సభ్యులు స్వామి, కళ్యాణ్,మధు, నర్సింలు, సంతోష్,శశి,మహేష్,వినోద్, గంగాధర్, వెంకటి, బాబు,రాజు, రవి,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య బాల్కొండ / మెండోరా**



మెండోరా మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువా రం, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమహుతులు అందించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి, విద్యార్థులకు అవగాహా నా కల్పించారు ఈ కార్యక్రమం లో ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ ప్రమోద్ కుమార్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ పిట్ల ప్రశాంత్, ఎక్సకుటివ్ అరుణ్ కుమార్,డిఓ సాదుల రాజేశ్వర్,ఎస్ఓ పెసరి సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జనరల్ అబ్జర్వర్ సిహెచ్. సత్యనారాయణ రెడ్డిల సమక్షంలో గురువారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుస రిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహిం చాల్సి ఉన్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసై డింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారు లు, ఓ.పీ.ఓలను ర్యాండ మైజేషన్ ద్వారా కేటాయించారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సాయన్న, డీఈఓ అశోక్‌పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణలో సాధన సంస్థ సేవలు అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**




బాల్య వివాహాల నివారణలో సాధన స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని, మండల వైద్యురాలు దివ్య చెప్పా రు. గురువారం సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణపై మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీని ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. అనంతరం సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని, ఆడపిల్లలు మేజర్ అయిన తర్వాత వివాహం చేస్తే ఇలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. ఎవరైనా అక్రమంగా బాల్యవివాహాలు చేసినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సాధన సంస్థ సి ఎస్ ఎన్ సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి ఎల్ పి ఓ ను సన్మానించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



బోధన్ డి ఎల్ పి ఓ నాగరాజును సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువా రం రెంజల్ మండలంలోని తాడి బిలోలి పంచాయతీ కార్యాలయంలో సందర్శించి రికార్డులను డి ఎల్ పి ఓ పరిశీలించారు. టాక్స్ లను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని, గ్రామ అభివృద్ధి కొరకు నిధులను కేటాయించాలని సూచించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి డీఎల్పీఓ గ్రామపం చాయతీ కార్యాలయానికి రావడంతో సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు కలిసి ఘనంగా సన్మానం చేపట్టారు. గ్రామ అభివృద్ధి కొరకు డీఎల్పీఓ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ హైమద్, ఉపసర్పంచ్ కుదూస్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ధ్వజారోహణం.. దేవతాహ్వానం

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లి శివారులో గల శ్రీ అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.రెండో రోజు గురువారం ఆలయంలో శ్రీవారికి సుప్రభాత సేవ,తోమాల సేవ,తిరువారాధనము,సేవా కాలమారాగింపు,బలిహారణము, శాత్తుముర్రై,శ్రీవారు యాగశాల ప్రవేశం, ద్వారతోరణ ధ్వజ కుంభరాధనము, మూర్తి కుంభరాధన, అగ్ని ప్రతిష్ట,శాంతి పాఠం, మూలమంత్ర,మూర్తి మంత్ర హోమం,వైనాతేయ ప్రతిష్ట, పంచసూక్త హవనం,పరిహార ప్రాయశ్చిత్త హోమము, పూర్ణాహుతి,మధ్యాహ్నం స్వామి వారి ధ్వజారోహణము ఘనంగా నిర్వహించారు.గరుడ ప్రసాద వితరణ,తీర్థప్రసాద గోష్టి,సాయంకాల సమయంలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, భేరి తాడనము, దేవతాహ్వానం, శ్రీవారికి శేషవాహన సేవ, ఎదుర్కోలోత్సవము నిర్వహించారు.భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ అమృత లత,ప్రభాదేవి,సుజాత,వసంత, విజయ,సునీత,సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం కప్ నియోజకవర్గ స్థాయి ఖోఖో ద్వితీయ స్థానం లింగంపేట్ కైవసం

**- ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం కప్ అందుకున్న విద్యార్థులు**

**సూర్య,లింగంపేట్**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన సీఎం కప్ బాలికల ఖోఖో క్రీడల్లో లింగంపేట్ మండలం ద్వితీయ స్థానం కైవసం చేస్తుకుంది.మండలంలోని శెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నియోజకవర్గస్థాయి ఖోఖోలో మంచి క్రీడా ఆటను ప్రదర్శించి ఖోఖో ద్వితీయ స్థానం సీఎం కప్ ను అందుకున్నారు.బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ క్రీడాకారులను అభినందిస్తూ సీఎం కప్ ను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో జిల్లా,రాష్ట్రస్థాయిలో రాణించాలని సూచించారు.గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికి తీయడం కోసమే సీఎం కప్ క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు.మండలానికో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని వెల్లడించారు.గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సహించాలని ఎంపీడీవో నరేష్,కు సూచించారు.ఖోఖో లో ద్వితీయ స్థానంలో నిలబడిన శెట్పల్లి విద్యార్థులను,పిఈటి సంతోష్ కుమార్ ను ఆయన అభినందించారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన జనార్ధన్(43) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు గురువారం చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. బుధవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిన జనార్ధన్ రాకపోవడంతో గురువారం మండల కేంద్ర శివారులోని కొచ్చేరువులో శవమై కనిపించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా కాలకృత్యాల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం లోని శ్రీరాంపూర్ గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహిం చారు,సర్పంచ్ పద్మ, ఎర్రన్న, ఆధ్వర్యం లో క్షేత్రస్థాయిలో విద్యుత్ సంబంధి చిన సమ స్యల కొరకు ఈ ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవాటిని అమర్చాలని అధికారులకు సూచించారు,గ్రామంలో విద్యుత్ తో సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధిచిన చర్యలు చేపట్టారు,ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ విలాస్,సబ్ ఇంజనీర్ మహేష్, గ్రామపం చాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యుత్ శాఖ ఏఈ, ఈ ఈ, లైన్మెన్ కంచెట్టి,లైన్ ఇన్స్పెక్టర్ షకీల్,సర్సయ్య, తదితరులు పాల్గొన్నారు,